# నీతిపరులు

అమరశ్రీ

రేడియో గొడవకు తోడు అయ్యారు కేకలు మరింత దుర్భరంగా ఉన్నయ్. అదీగాక కప్పుల ధ్వని. వచ్చేవాళ్ళు అంతూపొంతూ లేకుండా ఉన్నారు, కొత్తగా వచ్చినవాళ్లు కాస్సేపు నిలబడితేనేగాని చోటుదొరకటంలేదు. అదీ ఆలస్యంచేస్తే సున్న.

వాకిట్లో అయ్యారు కాష్‌టేబుల్ కెదురుగా రెండు కుర్చీలు ఖాళీ అయినయ్ అవి ఖాళీ కావటము, ఒక సూటువేసుకొన్న పెద్దమనిషి, మరొక స్టూడెంటు ఆ రెంటనీ ఆక్రమించుకోవటమూ జరిగినయ్.

ఇంతలో సర్వర్ రానేవచ్చాడు ఇడ్లీ అయిపోయిం దనగానే స్టూడెంటు వెనుకకుగూడ తిరిగి చూడకుండా బయటకు పోయాడు ఆ సూటులో మనిషి పూరీ తెమ్మని చెప్పి టోపీతీసి టేబిల్ మీద పెట్టి ముఖం తుడుచుకుంటున్నాడు. ఊపిరాడటంలేదు. యెండ మాడిపోతోంది. తీవ్రంగా చమట పోస్తోంది, అదిగాక అతను వేసుకున్నది సెర్జిసూటు పాపం! చాల అవస్థ పడుతున్నాడు. జేబు రుమాలుపెట్టి ముఖం అద్దుకుంటూనే బజారుకేసి చూశాడు.

సిల్కుసూటులో ఉన్న మరొక యువకుడు కాఫీ హోటలులో అడుగుపెట్టబోతున్నాడు. అతని చూస్తూనే సెర్జిసూటులోవున్న యువకుడు ఆశ్చర్యపోతున్నాడు సిల్కుసూటాయన రావటమూ స్టూడెంటు లేచిపోయిన కుర్చీలో కూర్చువటమూ ఒక్కసారిగా జరిగాయి.

పాపం! చమటకు కోటుకూడ తడిసింది, పల్చని సిల్కు. అందుకనే కోటుకూడ తడిసిపోయింది. ముఖం తుడుచుకుంటూనే వచ్చిన సెర్వరుకో పెసరట్టు చెప్పి ఎదురుగా కూర్చున్న పెద్దమనిషి వంక చూశాడు అప్రయత్నంగా. సరిగా అదే సమయానికి అతనుకూడ ఇతను వంకే జూస్తున్నాడు. ఇద్దరిచూపులూ కలిసినయ్. సెర్జిసూటులో ఉన్నాయన తలదించేసుకొని పూరీ యెక్కించటంలో నిమగ్నుడయాడు.

సిల్కుసూటులోఉన్న యువకుడు అతనికేసి ఆదేపనిగా చూస్తున్నాడు. కన్ను రెప్పకూడ ఆర్పకుండా ఆర్పితే ఏదో మించిపోతుందేమో నన్నట్లుగా చూస్తున్న దా సిల్కుసూటు. సెర్జి సూటాయన మంచినీళ్లు త్రాగుతూ కళ్ళుపైకెత్తాడు. ఇంకా యెదురాయన తనవంకే చూస్తుండటాన్ని గమనించికూడ తమ మాత్రం అతను చూసి నట్టుగా ధైర్యంగా అతనిలోకి చూడలేక పోయాడు.

సిల్కుసూటువాలా త్వరత్వరగా ముగించాడు కాఫీ. సిగరెట్ తీసి ముట్టిస్తూ ఉండగా సెర్జి సూటులోఉన్న యువకుడు "ఏమోయ్! రామకృష్ణా" అన్నాడు సిల్కుసూటాయన వీపుమీద చేతితో తట్టుతూ.

"నువ్వేనటోయ్! వెంకటేశం! చాల సేపట్నుంచి చూస్తున్నాను. మొదట్లో చూడగానే ఎక్కడో చూసినట్టనిపించింది. కాస్సేపు ఆలోచించాను. తరువాత నువ్వవునో కాదో అనుకొని చూస్తున్నాను. నీవింక అందుకనే చూస్తున్నాను. నువ్వు గనుక అయితే పలుకరించేవాడివేనే అనుకుంటున్నాను." అన్నాడు రామకృష్ణ గుక్క తిప్పుకోకుండా.

"ఏం చేస్తున్నావు ?" అంటూ సిగరెట్ నోటి నుండి తీసి బయటకు పొగ వదలబోతున్నాడు వెంకటేశం.

"ఏదో చేస్తున్నాను. ఫరవాలేదు. తినటానికి సరిపోయినంత సంపాదించుకునే స్థితి లోకి వచ్చాను" అన్నాడు రామకృష్ణ తలపంకిస్తూ. చాల నిగూఢంగా మాట్లాడగలశక్తి ఉంది అతనిలో.

అంటూనే "నీ విప్పు డెక్క డుంటున్నావ్" అన్నాడు రామకృష్ణ.

"మన కాలేజీలో ట్యూటరుగా జేరాను."

"నీపనే బాగుందోయ్. మళ్ళా ఆ వాతావరణం లోనే తిరిగేభాగ్యం అబ్బింది" అంటున్నాడు రామకృష్ణ.

"ఏంబాగు ! మీ అందరికంటేనా !"

"నీకేమోయ్ ! తెల్లారిలేస్తే స్టూడెంట్స్‌తో కాలక్షేపం చేయొచ్చు."

"మరి రాత్రిపూట ?" అన్నాడు వెంకటేశం నవ్వుతూ.

"సంసారులు మీకు గడవకపోతుందా ?" అన్నాడు రామకృష్ణ.

"ఇంతవరకు అంత అదృష్టం పట్టలేదోయ్." అంటూ యెందుకో తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు కనుపించాడు.

"సరే ఇద్దరం ఒకటేనన్నమాట." అన్నాడు రామకృష్ణ సిగరెట్ విసిరి నేలకేసి కొడుతూ. కాని వెంకటేశంకంటె కూడ లోతుగా ఆలోచిస్తున్నాడు రామకృష్ణ మధ్యమధ్య రామకృష్ణ వెంకటేశంవైపూ అతని సెర్జిసూటువైపూ వింతగా చూస్తున్నాడు. వెంకటేశంకూడ ఆ చెమటకు తడిసిపోయిన సన్నని సిల్కుసూటు వైపు అదే పనిగ చూస్తున్నాడు. ఒకరివంక మరొకరు తీవ్రంగా చూసుకుంటున్నారు. ఒకరు మరొకరిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్టు మాత్రం కనిపిస్తోంది.

ఇద్దరనూ చూస్తుంటే, ఇద్దరూ ఒకళ్ళను చూసి మరొకళ్లు ఆశ్చర్యపడుతున్నట్టు కనిపిస్తున్నారు.

వెంకటేశం వేసుకొన్న సెర్జిసూటు, పెట్టుకొన్న టోపీ, జేబులో పార్కర్‌మేకర్, ఫ్లెక్సు బూట్లు, కాఫీహోటలులో బిల్లు ఇవ్వబోయేముందు తీసిన పదిరూపాయల నోట్లతో నిండిన పర్సు, ఇవన్నీ యెందుకో లేనిపోని ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నయ్. వెంకటేశం ఇంతవా డవుతాడని తనెప్పుడూ అనుకోలేదు. గరల్‌స్టూడెంట్సుమీద చిన్నచిన్న గులకరాళ్ళు తగిలీ తగలనట్లుగా వేస్తోంటే పీ డీ విధంగానే దెబ్బ తింటా డనుకున్నాడు. డబ్బూ లేదు తనలాగే. వెంకటేశం ఇంత డబ్బు సంపాదిస్తాడని యెప్పుడూ రామకృష్ణ అనుకొని ఉండలేదు.

వెంకటేశంకూడ అదేవిధంగా పీ లవుతున్నాడు చదువుతప్ప మరేమీ ప్రాపంచిక విషయా లెరుగని రామకృష్ణ సిల్కు సూట్లలో నుండి తొంగిచూస్తాడని తనెప్పుడూ కలకూడ కనలేదు. ప్రపంచవిషయా లేమీ నిన్న మొన్నటి వరకు యెరుగని రామకృష్ణ ఈనాడు ప్రపంచంలో ఇంత పలుకుబడి సంపాయిస్తాడని యెవ్వడూ ఊహించలేదు. వెంకటేశంకూడ కలవరపడుతున్నాడు. ఇంతసేపూ వెంకటేశం సిగరెట్ కాలుస్తూనే ఉన్నాడు.

అదికాస్తా పారేసి, వస్తానంటూ కాలేజీ వేపున నడిచాడు. మధ్య మధ్య వెనుకకు తిరిగి చూస్తూ మరొకవైపుగా సాగి పోయాడు రామకృష్ణ.

* * *

మర్నాడు సాయంత్రం మళ్లాక్లబ్బులో ఎదురయారు ఇద్దరూ ఒకరి ఆశ్చర్యాని కింకొకరు ఆశ్చర్య పోతున్నారు. ఒకరిముఖాలు మరొకరు చూసుకోలేకపోతున్నారు, ఏదోపెద్దతప్పు చేసినట్లు

బాధపడసాగారు. కానిరామకృష్ణ ఏదో తెలుసుకోవాలని కుతూహలపడుతున్నట్లు కనుపిస్తున్నాడు.

ఇద్దరూ ఒకేచోట పేకముక్కల ప్రపంచంలోకి దిగారు. ఎదురెదురుగా కూర్చున్నారు. ముక్కలు కలుపుతున్నాడు వెంకటేశం. ముక్కలు కలుపుతూంటే సిల్కుసూటు అదోరకంగా మెరుస్తోంది. రామకృష్ణ వెంకటేశం వైపుచూస్తూ ఏదో అర్థం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. వెంకటేశం వేసుకున్న సిల్కుసూటు అతని కమిత్రాళ్ళర్యాన్ని కలిగిస్తోంది. నిన్న తాను వెంకటేశాన్ని కాఫీహోటలులో కలుసుకొన్నపుడు తానువేసుకొన్న సూటులాగే ఉన్నది ఆదేనేమో ననికూడా అనిపించింది' రామకృష్ణ ఆట ఆడుతున్నాడన్న మాటేగాని మనస్సు ఎక్కడో పని చేస్తోంది.

రామకృష్ణ వేసుకొన్న సెర్జిసూటు వెంకటేశాన్ని ఎందుకనో అయస్కాంతంలాలాగుతోంది సరిగా నిన్న మధ్యాహ్నం తను కాఫీహోటలులో రామకృష్ణను చూసినపుడు వేసుకున్నసూటు అదే. వెంకటేశం పేక ముక్కలు పంచుతున్నాడు. రామకృష్ణ నిర్లక్ష్యంగా వాటినితీసి శూన్యంలోకి చూసినట్లు వాటికేసి చూస్తున్నాడు.

నాలుగుగంటలు గడచిపోయినయ్, రాత్రిపది కొండు గంటలు దాటిపోతోంది, అందరూ ఇళ్ళ దారి పట్టారు. వెంకటేశం, రామకృష్ణలు ఒకరి సూటు వంక మరొకరు చూసుకొంటూ ఆడుకొంటూనే ఉన్నారు. మెల్లగా రామకృష్ణ ప్రారంభించాడు బాతాఖాని - "పెళ్ళి చేసుకోలేదేమోయ్" అన్నాడు దూరమాలోచిస్తూ రామకృష్ణ.

పెళ్ళి 'అనగానే వెంకటేశం కళ్ళముందు' పెళ్ళివద్దని పోట్లాడిన రోజులు, పెళ్ళికి సంబంధించిన వాటిని గురించి తమూతనత్రడి పోట్లాడుతున్నరోజులన్నీ గుర్తుకు వచ్చినయ్ వెంకటేశానికి. ఏమిటోయ్ ఆలోచిస్తున్నావ్ ? అన్నాడు రామకృష్ణ ఎంతసేపటికీ వెంకటేశం మాట్లాడకపోతే.

"ఏమీలేదు. పోదాంపద" అన్నాడు వెంకటేశం సమాధానం చెప్పకుండానే.

ఎవరి తోవను వారు వెళ్ళిపోయారు. మర్లా ఇద్దరూ వేరు వేరు వీధుల్లోంచి వచ్చి ఒక్క మేడదగ్గరే ఆగారు.

ఇద్దరికీ బోధ పడ్డాది !

ఇద్దరూ వివాహాలు మానుకొంటున్నారు!

